ఒక భూమి ఒక ఇల్లు

దశ 1 వెతకండి మరియు కనుగొనండి

తరగతి 6, 7 & 8

కార్యాచరణ పుస్తకం

హలో! మీ అందరికీ ‘ఒక భూమి – ఒక ఇల్లు’ కార్యక్రమానికి స్వాగతం.
మీతో పాటు, మీ ఇంట్లో నివసించే ఇతర జీవులు కూడా ఉన్నాయని మీకు తెలుసా? మీతో పాటు, మీ ఇంట్లో నివసించే ఇతర జీవులు కూడా ఉన్నాయని మీకు తెలుసా? వారిలో కొన్ని ఎక్కువగా కనిపిస్తాయి, మరికొన్ని మనకు కనిపించకుండా మన ఇంట్లో దాగి వున్న సహవాసులు అవుతారు!

మనం మన గ్రహం – భూమిని అనేక మొక్కలు మరియు జంతువులతో పంచుకుంటాము. అవి అడవుల్లో ఉన్నా, మన వనరులను జాగ్రత్తగా ఉపయోగిస్తు మన ఇళ్ళలో ఉన్నా వాటిని మనం గౌరవించాలి.
ఎల్లప్పుడు సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన గ్రహం కోసం మొక్కలు, జంతువులు మరియు మానవులు కలిసి వృద్ధి చెందాలి.

ప్రకృతి గురించి తెలుసుకోవడానికి, హరిత అలవాట్లను అవలంభించడానికి మరియు పర్యావరణ అనుకూల గృహాలను సృష్టించడానికి కొన్ని చర్యలు తీసుకోవడం ద్వారా ఇవన్నీ ప్రారంభమవుతాయి.

కాబట్టి, ఈ రోజులలో ప్రకృతిని అన్వేషిస్తు మీ సమయాన్ని గడపడానికి ఉత్తమ మార్గం ఒక భూమి – ఒక ఇల్లు కార్యక్రమం. దీనిలో మూడు ప్రధాన దశలు ఉన్నాయి:

దశ 1 – వెతకండి మరియు కనుగొనండి

దశ 2 – చూడండి మరియు నేర్చుకోండి

దశ 3 – చర్చించండి మరియు చేయండి

తల్లిదండ్రులకు / సంరక్షకులకు గమనిక

"ఒక భూమి-ఒక ఇల్లు" అనేది ఒక చిన్న 10 వారాల కార్యక్రమం, వారానికి 30 నిమిషాల కార్యాచరణ సమయం మాత్రమే అవసరం.

- వర్క్‌షీట్‌లను ప్రింట్ చేయవచ్చు లేదా ఖాళీ కాగితం / పుస్తకంలో పూర్తి చేయవచ్చు.
- అన్ని కార్యకలాపాలు చేసే సమయంలో మీ పిల్లలకు మద్దతు ఇవ్వండి మరియు వర్క్‌షీట్‌లను పూర్తి చేయడంలో వారికి సహాయపడండి.
- ప్రతి కార్యాచరణకు సహాయపడే చిన్న వీడియో ఉంటుంది. ఈ వీడియో ఉపాధ్యాయులకు వాట్సాప్ ద్వారా పంపబడుతుంది లేదా ప్రతి వర్క్‌షీట్‌లో అందించిన లింక్ నుండి డౌన్‌లోడ్ చేయవచ్చు.
- ఎల్లప్పుడూ చిన్న విజయాలను కూడా వేడుక జరుపుకోండి మరియు సరదాగా కుటుంబ సమయాన్ని గడపండి.

దశ 1
వెతకండి మరియు కనుగొనండి

వెతకండి మరియు కనుగొనండి

ఇది 'ఒక భూమి-ఒక ఇల్లు'లో మొదటి అడుగు వేసే సమయం. ఇందులో 2 వర్క్‌షీట్లు, 3 వీడియోలు ఉన్నాయి.

సూచిక

వీడియో V1A: ప్రకృతి ప్రతిచోటా
ఈ వీడియోలో ఉన్న వారు ప్రకృతిని పరిశీలిస్తూ నడుస్తున్నట్టు మీరు కూడా ప్రకృతిని దృశ్యమానంగా అన్వేషించండి.
https://youtu.be/-l-P_wqGX9o

వర్క్‌షీట్ W1A: నా ప్రకృతి పత్రిక
సహజంగా ఉన్న ప్రాంతాన్ని అన్వేషించడానికి సార్వత్రిక పద్ధతులను పున్నహ్స్మరించండి. మీ ప్రకృతి పత్రికను తయారు చేయడానికి వీడియోలో ఉన్న వారు ప్రకృతిని పరిశీలిస్తూ నడుస్తున్నప్పుడు మీరు గమనించిన మొక్కలు మరియు జంతువుల వివరాలను వ్రాసుకోండి.

వీడియో V1B: ప్రకృతి మిత్రులు
మన ఇంటి లోపల మరియు వెలుపల ఉన్న మొక్కలు, జంతువులపై దృశ్య కథనం.
https://youtu.be/uPM1Uyzbrkg

వర్క్‌షీట్ W1B: ప్రకృతి పరిశోధకులుగా వ్యవహరించండి!
మీ బాల్కనీ లేదా కిటికీ నుండి మీ ఇంట్లో లేదా మీ ఇంటి చుట్టూ మీరు చూడగలిగే అన్ని జంతువులు మరియు మొక్కలను అన్వేషించండి మరియు వివరాలను వ్రాసుకోండి.

వర్క్‌షీట్ W1C: నిశిత పరిశీలకులు
చిన్న లేదా పెద్ద మొక్క, జంతువు, పక్షి లేదా పురుగులను గమనించండి మరియు గీసి వాటి భాగాల పేర్లు వ్రాయండి.

వీడియో V1C: ప్రకృతి మరియు దేశం
భారతదేశం మరియు మీ రాష్ట్రంలోని మొక్కలు మరియు జంతువుల గురించి మరింత తెలుసుకోవడానికి వీడియో చూడండి. https://youtu.be/Rif16QRAMl8

వర్క్‌షీట్ W1D: నా రాష్ట్రం మరియు జీవవైవిధ్యం
మీ రాష్ట్రంలోని వాతావరణం, స్థానిక జాతులు మరియు భూక్షేత్రాల గురించి మీ జ్ఞానాన్ని వృద్ధి చేసే చర్యలు.

నేర్చుకున్న విషయాలు మళ్ళీ పరిశీలిద్దాం
మీరు నేర్చుకున్న వాటిని పునఃపరిశీలించండి మరియు తిరిగి నివేదిక ఇవ్వండి.

ఒక భూమి-ఒక ఇల్లు కూడా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) సాధించడంలో కూడా సహాయపడుతుంది.

దశ 1 ఈ క్రింది లక్ష్యాల కోసమే:

వీడియో V1A

ఇది వీడియో సమయం

ప్రకృతి ప్రతీ చోటా!

నిజమైన నేచర్ ట్రైల్ కి వెళ్లలేకపోతున్నారా? ఒక బటన్ క్లిక్ దూరంలో మీ కోసం నేచర్ ట్రైల్ ఉంది. మీరు ఇంట్లోనే ఉంటూ భారతదేశం యొక్క సహజ ఆవాసాలను అన్వేషించడానికి మరియు చాలా అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కనుగొనటానికి ఇది సరైన మార్గం. వీడియోను జాగ్రత్తగా చూడండి మరియు తరువాత జరిగే కార్యకలాపాలను అనుసరించండి.

ఇక్కడ వీడియో వస్తుంది: https://youtu.be/-l-P_wqGX9o

వర్క్‌షీట్

W1A

నా ప్రకృతి పత్రిక

వర్చువల్ నేచర్ ట్రైల్ నుండి మనం ఏమి నేర్చుకున్నామో మరియు వీడియోని మీరు ఎంత గమనించారో చూద్దాం.

i. ఈ సరళమైన సార్వత్రిక దశలు ప్రకృతి మరియు ఇతర జీవుల పట్ల మన బాధ్యత ఇంకా సానుభూతిని నిర్ధారిస్తాయి. ఈ క్రింది వ్యాఖ్యలు మొక్కలు మరియు జంతువులను గమనించినప్పుడు లేదా స్థానిక వైవిధ్యం అధికంగా ఉన్న ప్రాంతాన్ని అన్వేషించినప్పుడు మనమందరం పాటించాల్సిన పద్ధతులు. వీటి ప్రక్కన అవును లేదా కాదు అని వ్రాయండి.

	అవును/కాదు		అవును/కాదు
1. మీ పరిశీలనలను నమోదు చేయడానికి పుస్తకం మరియు పెన్సిల్.	☐	11. 'ఎటువంటి జాడను వదిలివేయవద్దు' అనే నియమాన్ని పాటించడం.	☐
2. మీకు విసుగు వచ్చినప్పుడు ఆడటానికి బొమ్మలు.	☐	12. చిన్న జంతువులను / కీటకాలను పట్టుకోవడానికి ఒక పెట్టె.	☐
3. చదవడానికి కథల పుస్తకం.	☐	13. ఆకులు మరియు కొమ్మలను సేకరించడానికి ఒక సంచి.	☐
4. దోమ కాటును నివారించడానికి పూర్తి దుస్తులు ధరించడం.	☐	14. ఒంటరిగా కాలిబాటలో వెళ్లడం.	☐
5. కొన్ని ఆరోగ్యకరమైన పిండి వంటలు / ఏవైనా తినదగినవి.	☐	15. పెద్దవారితో లేదా నిపుణులతో పాటు వెళ్లడం.	☐
6. త్రాగునీటి సీసా	☐	16. ప్లాస్టిక్ రేపర్లు / సీసాలు తీసి వాటిని చెత్త బుట్టలో వెయ్యడం.	☐
7. రంగులు, ఆకారం, పరిమాణం మరియు కదలికలను గమనించడానికి తీక్షణమైన కళ్ళు.	☐	17. మరింత తెలుసుకోవడానికి ప్రశ్నల జాబితాను రూపొందించడం.	☐
8. అన్ని రకాల శబ్దాలు వినడానికి అప్రమత్తమైన చెవులు.	☐	18. మీ అనుభవాన్ని ఇతరులతో పంచుకోవడం.	☐
9. విభిన్న వాసనల మధ్య తేడాలను గుర్తించడానికి సున్నితమైన ముక్కు.	☐	19. ముదురు రంగు దుస్తులను ధరించడం.	☐
10. ప్రకృతి మరియు ఇతర జీవులను గౌరవించడం.	☐	20. కాలిబాటలో వెళ్ళే సమయంలో పెద్ద శబ్దాలు చెయ్యడం.	☐

సరైన సమాధానం తెలుసుకోవడానికి మళ్ళీ వీడియో చూడండి.

ii. ఇప్పుడు మీరు వీడియోలో గుర్తించిన అన్ని విషయాలను గీయండి లేదా వ్రాయండి!

చిన్న మొక్క

సరీసృపాలు (పాకేవి)

కీటకాలు

క్షీరదాలు (పాలిచ్చు జంతువులు)

పక్షులు

చెట్లు

iii. మీరు కాలిబాటలో నేర్చుకున్న ఆసక్తికరమైన విషయాలను వ్రాయండి.

వీడియో V1B

ఇది వీడియో సమయం

ప్రకృతి మిత్రులు!

మన ఇంటి లోపల మరియు వెలుపల ఉన్న మొక్కలు, జంతువులపై దృశ్య కథనాన్ని చూడండి.

ఇక్కడ వీడియో వస్తుంది: https://youtu.be/uPM1Uyzbrkg

వర్క్‌షీట్

W1B

ప్రకృతి పరిశోధకులుగా వ్యవహరించు!

మన ఇంటిని చాలా జంతువులు సందర్శిస్తాయి. చీమలు, బల్లులు, సీతాకోకచిలుకలు లేదా పక్షులు వంటి కొన్నింటిని మీరు చూసి ఉంటారు. కానీ మీరు బుక్‌లైస్ లేదా సిల్వర్ ఫిష్ లాంటివి కూడా చూసే లేదా వినే అవకాశాలు ఉన్నాయి. అవి మీ ఇంట్లో దాక్కున్న సహనివాసులు.

రోజులోని వివిధ సమయాల్లో (ఉదయం, మధ్యాహ్నం మరియు సాయంత్రం) మీ బాల్కనీలో లేదా మీ కిటికీ వద్ద నిలబడండి. మీ పుస్తకంలో ఈ క్రింది పరిశీలనలను సంబంధించిన వివరాలను వ్రాయండి.

సాధారణ సమాచారం

బుతువు	భౌగోళికం (ఉదాహరణ: కొండ, పొడి ప్రాంతం, తీరప్రాంతం)	ఇంట్లో స్థానం

ఉదయం

ఉష్ణోగ్రత:	తేమ:
గాలి:	వాసన:
ఆకాశం:	

మీరు గమనించిన అన్ని జీవులను గీయండి లేదా వ్రాయండి.

పక్షులు

కీటకాలు

మొక్కలు / లతలు

చెట్లు

ఇతర

ఉదయం

ఉష్ణోగ్రత:	తేమ:
గాలి:	వాసన:
ఆకాశం:	

మీరు గమనించిన అన్ని జీవులను గీయండి లేదా వ్రాయండి.

పక్షులు

కీటకాలు

మొక్కలు / లతలు

చెట్లు

ఇతర

రాత్రి

ఉష్ణోగ్రత:	తేమ:
గాలి:	వాసన:
ఆకాశం:	

మీరు గమనించిన అన్ని జీవులను గీయండి లేదా వ్రాయండి.

పక్షులు

కీటకాలు

మొక్కలు / లతలు

చెట్లు

ఇతర

వర్క్‌షీట్

W1C

నిశిత పరిశీలకులు

ప్రకృతిలో సమయాన్ని గడపడం మన ఇంద్రియాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, మన పరిశీలనలకు పదునుపెడుతుంది మరియు మన అభ్యసించే శక్తిని పెంచుతుంది. ప్రకృతి ప్రతిచోటా ఉంది, మన ఇళ్ళ లోపల కూడా ఉంది మరియు మన కిటికీలు లేదా బాల్కనీలో నుండి చూసి ఆనందించవచ్చు.

మీ ఇంటిలో లేదా చుట్టుపక్కల ఏదైనా మొక్క / చెట్టు / పక్షి / కీటకాలను ఎంచుకొని దానిని జాగ్రత్తగా గమనించండి.
క్రింద ఉన్న వాటిలో మీ పరిశీలనలు గీయండి లేదా వ్రాయండి. అవసరమైతే, మీ కుటుంబంలోని పెద్దలతో చర్చించండి.
(మీ పెంపుడు జంతువును ఎంచుకోవద్దు)

మీరు పరిశీలించిన దాన్ని గీయండి మరియు వాటి భాగాల పేర్లను వ్రాయండి.

దాని భౌతిక లక్షణాలను వివరిస్తూ సంక్షిప్తంగా వ్రాయండి.

అది చుట్టూ తిరుగుతుందా, అవును అయితే ఎలా?

అది ఏమి తింటుంది?

అది ఉన్న జీవావరణ వ్యవస్థను మరియు దాని ప్రాముఖ్యతను వివరించండి?

ఆహార ప్రక్రియ పరిణామక్రమంలో దాని స్థానం ఏమిటి?

- [ ] ఉత్పత్తిదారి
- [ ] ప్రాథమిక వినియోగదారి
- [ ] ద్వితీయ వినియోగదారి
- [ ] తృతీయ వినియోగదారి
- [ ] విచ్ఛిన్నకారి

అది ఎక్కడ నివసిస్తుందో గీయండి లేదా వ్రాయండి?

వీడియో V1C

ఇది వీడియో సమయం

ప్రకృతి మరియు దేశం

భారతదేశంలో చాలా చెట్లు మరియు జంతువులు ఉన్నాయి. ఈ క్రింది వీడియోని చూసి వాటి గురించి తెలుసుకోండి. **ఇక్కడ వీడియో వస్తుంది:** https://youtu.be/Rif16QRAMl8

వర్క్‌షీట్

W1D

నా రాష్ట్ర మొక్కలు మరియు జంతువులు

ఈ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

i. నా రాష్ట్రం పేరు:
ii. రాష్ట్ర జంతువు పేరు:
iii. రాష్ట్ర పక్షి పేరు:
iv. రాష్ట్ర చెట్టు పేరు:
v. రాష్ట్ర పువ్వు పేరు:
vi. నా రాష్ట్రంలోని ఒక జాతీయ ఉద్యానవనం మరియు వన్యప్రాణుల అభయారణ్యం పేరు:

మీ రాష్ట్ర వాతావరణాన్ని వివరించండి:

మీ రాష్ట్రంలో కనిపించే ప్రధాన మట్టి రకం మరియు భూక్షేత్రాలు ఏమిటి?

మీ రాష్ట్రంలోని ఏదైనా ఒక స్థానిక మొక్క మరియు జంతువు పేరు వ్రాయండి

స్థానిక మొక్క

స్థానిక జంతువు

నేర్చుకున్న విషయాలు మళ్ళీ పరిశీలించు సమయం!

అభినందనలు! మీరు మొదటి దశని పూర్తి చేసారు

ఇప్పటి వరకు మనం నేర్చుకున్న వాటిని చూద్దాం! ఈ భాగంలో మీరు నేర్చుకున్న విషయాలు మరియు మీకు ఇంతకుముందే తెలిసిన విషయాలు ఈ క్రింది డబ్బాల్లో వ్రాయండి.

1. నాకు ఇంతకుముందే తెలిసిన విషయాలు

2. నేను నేర్చుకున్న కొత్త విషయాలు